బీఆర్ఎస్ నిధులతో కాంగ్రెస్ నాయకుల హడావుడి

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, జూలై 24: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తూరు వై జంక్షన్ నుంచి జేపీ దర్గా రోడ్డు పనుల కోసం నిధులు మంజూరు చేసిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో బుధవారం పాత హైవేపై కల్వర్టు పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రారంభించారు. అనంతరం రోడ్డును మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొత్తూరు మున్సిపాలిటీకి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామని తెలిపారు. చాలా పనులు పూర్తి చేశామని వివరించారు. అయితే ఎన్నికల షెడ్యూల్ కారణంగా కొన్ని పనులు చేయలేకపోయామని వివరించారు. ఆ నిధులతో కాంగ్రెస్ నేతలు పనులు ప్రారంభిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంట షాద్‌గనర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్ ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

మంచాల, జూన్ 24: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ 'ఏ' లోకి చేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ దూస వెంకటేశ్ అన్నారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మంచాల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మారుస్తామని రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్‌కు ప్రతి సంవత్సరం రూ. 1000కోట్లను కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భిక్షపతి, నర్సింహ, జయమ్మ, మల్లేశ్, చక్రపాణి, కృష్ణ, లక్ష్మినర్సింహ, భాస్కర్, సత్తయ్య, మారయ్య, బుగ్గరాములు, చంద్రయ్య, దనంజయ్య, కొండల్, వెంకటయ్య, రామచంద్రి పాల్గొన్నారు.

యాచారంలో ఆందోళన..

యాచారం : ముదిరాజ్ కులాన్ని బీసీ ఏ క్యాటగిరిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్‌లు బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను వెంటనే బీసీ ఏ లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గణేశ్, భిక్షపతి, నర్సింహ, రాములు, మహేందర్, బాలకృష్ణ, శ్రీరాములు, యాదయ్య పాల్గొన్నారు.

కార్యదర్శులకు ఘన సన్మానం

మంచాల, జూలై 24: మంచాల మండలం లోయపల్లి పంచాయతీ కార్యదర్శి శోభ, లింగంపల్లి శిరీష, మంచాల రాజ్‌కుమార్, బండలేమూరు సువర్ణ బదిలీపై వెళ్లగా, బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలశంకర్‌తో పాటు అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వారిని ఘనంగా సన్మానించారు.

మానవ అక్రమ రవాణాను నిర్మూలిద్దాం

షాద్‌నగర్‌టౌన్, జూలై 24: మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యతని షాద్‌నగర్ ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో హైదరాబాద్ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, షాద్‌నగర్ మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రజలందరికీ మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలని సంస్థ కో ఆర్డినేటర్ సురేశ్‌కుమార్‌తో కలిసి అంగన్‌వాడీ టీచర్స్‌కు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరమని, ప్రతి రోజూ ఎంతో మంది అమాయకపు అమ్మాయిలు, మహిళలు అక్రమ రవాణాకు బలవుతున్నారన్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వారిని ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత సునీతాకృష్ణన్ సంబంధిత ఐసీడీఎస్, పోలీస్, జ్యుడీషల్, ఎడ్యుకేషన్, డీఆర్‌డీఏ డిపార్ట్మెంట్ల సహకారంతో ఈ సంస్థ పని చేస్తున్నట్లు చెప్పారు. ఎవరికైనా ఇబ్బంది తలెత్తుతే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ 100, మహిళా హెల్ప్ లైన్ 181, సైబర్ ట్రాఫికింగ్ 1930కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, పద్మ, ప్రజ్వల సిబ్బంది అనిల్‌కుమార్, మితాశి రాజ్, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మెదడు వాపు నివారణకు వ్యాక్సినేషన్

షాబాద్, జూలై 24: మెదడు వాపు నివారణకు ఇచ్చే వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విజయలక్ష్మి అన్నారు. బుధవారం షాబాద్ దవాఖానలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారుల్లో మెదడు వాపు నివారణ కోసం టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 4767 మంది పిల్లలకు టీకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ టీకాలు తొమ్మిది నెలల నుంచి 16 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి వారం ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 10:30గంటలకు షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆరోగ్య శిక్షణ అధికారి లక్ష్మీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వానకాలం అప్రమత్తంగా ఉండాలి

షాబాద్, జూలై 24: ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. బుధవారం కలెక్టర్ ఆదేశానుసారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని చెప్పారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని తెలిపారు. ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి కింద పడితే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ అన్వర్, విద్యుత్‌శాఖ ఏఈ నరేందర్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

చేవెళ్లటౌన్, జూలై 24: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా మోసం చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ పిలుపు మేరకు బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, మోర్చా అధ్యక్షుడు, మండలి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : క్యాంప్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ఆమనగల్లులో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ తదితరులు

వేడుకగా కేటీఆర్ జన్మదినం

ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు
కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న పార్టీ శ్రేణులు
పలు దవాఖానల్లో పండ్లు, బ్రెడ్ల పంపిణీ
పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు

చేవెళ్లటౌన్: చేవెళ్ల ప్రభుత్వ దవాఖానలో..

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు రాజ్‌కుమార్, రాజు తదితరులు

కడ్తాల్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న మాజీ జడ్పీటీసీలు వెంకటేశ్, దశరథ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా

సోలిపూర్ గ్రామంలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, యువ నాయకుడు మురళీయాదవ్



షాబాద్‌లో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ కేక్ కట్ చేసి మొక్కలను నాటారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లను మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, నాయకులు నారాయణరెడ్డి, నారాయణ, శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవేందర్, రామకృష్ణ, శ్రీనివాస్, రవి, రఘునాథ్, శేఖర్, ఏజాజ్, భాస్కర్ పాల్గొన్నారు.

సోలిపూర్ గ్రామంలో..

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధి సోలిపూర్ గ్రామంలో పార్టీ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీయాదవ్ పాల్గొని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌యాదవ్, రవి, లక్ష్మినర్సింహారెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్, రమేశ్, ఏజాజ్, అశోక్, నవీన్, భువనేశ్, రాధాకృష్ణ, భాస్కర్, పాండు, మల్లేశ్, వెంకటేశ్, నవీన్, రహమత్‌అలీ, గోపాల్, రాజశేఖర్, శ్రీకాంత్, విజయ్, చందర్, వెంకటేశ్, నందు, నర్సింహులుయాదవ్, రాజ్‌కుమార్, శ్రీహరి, పురుషోత్తం, రాము, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

షాబాద్‌లో

షాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, కుమ్మరి దర్శన్, గణేశ్‌గౌడ్, సుదర్శన్, దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఏండీ ముఖ్రంఖాన్, పార్టీ నాయకులు ప్రదీప్, శశాంక్‌రెడ్డి, ఇమ్రాన్, వెంకటయ్య, మల్లేశ్, విష్ణు, మహేశ్, అంజయ్య, రామచందర్, శేఖర్ పాల్గొన్నారు.

కొత్తూరు కస్తూర్బా హాస్టల్‌లో..

కొత్తూరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కొత్తూరు కస్తూర్బా హాస్టల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని విద్యార్థినులకు పండ్లు, నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండెకృష్ణయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, నర్సింహాగౌడ్, సోమ్లానాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌గౌడ్, యాదయ్య, రాజు, రమేశ్, సత్తయ్య, కృష్ణగౌడ్, శివకుమార్, శ్రీశైలం, నర్సింహారెడ్డి, రాజు, జంగయ్యయాదవ్, నర్సింహాగౌడ్, రాములుగౌడ్, భీమయ్య పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో

ఇబ్రహీంపట్నం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని అంధుల ఆశ్రమంలో అంధ విద్యార్థుల మధ్య మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్‌రెడ్డి కేక్ కట్ చేసి ఆశ్రమానికి గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 5 ఫ్యాన్లు అందించారు. అలాగే, అంధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్వీ నాయకులు రాజ్‌కుమార్, శివసాయి, వినోద్, కరుణాకర్, కార్తీక్‌రెడ్డి, మహేశ్, గణేశ్ పాల్గొన్నారు.

చేవెళ్లలో ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వస్వామి దేవాలయం ఎదుట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ ఉద్యమ కారుడు ఆంజనేయులు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, నరహరిరెడ్డి, నర్సింహులు, ప్రభాకర్, బాన్, గణేశ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, డైరెక్టర్లు వెంకటేశ్, చందు ఉన్నారు.

ఆమనగల్లు: పట్టణంలో బుధవారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ, ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు నేనావత్ అనురాధ హాజరై స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, పాలు పంచిపెట్టారు. జీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో చెట్లు నాటారు. కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కుమార్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, నాయకులు లాలయ్యగౌడ్, రఘు, కమఠం వెంకటయ్య, పంతూనాయక్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోంపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మహేందర్‌రెడ్డి, కుమార్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావూఫ్, జయవంత్, నాయకులు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు పరమేశ్ పాల్గొన్నారు.

కొత్తూరు : మంత్రి కేటీఆర్‌ను కొత్తూరు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యాలయంలో బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్ ఉన్నారు.

నందిగామలో

నందిగామ : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మొక్కలు నాటి, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, కుమార్‌గౌడ్, స్వామి, పెంటయ్యగౌడ్, సురేశ్, ఈశ్వర్, నర్సింహ, సురేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ల పంపిణీ..

ఇబ్రహీంపట్నంరూరల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు జెర్కోని రాజు, మాజీ ఎంపీటీసీ భరత్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు శివసాయి, వినోద్, మహేశ్, గణేశ్‌గడ్, కరుణాకర్, జలందర్, సురేశ్, శ్రవణ్, సన్నీ, మనీశ్, కార్తీక్, అనిల్ పాల్గొన్నారు.

కడ్తాల్ : కడ్తాల్, తలకొండపల్లి మండల కేంద్రాల్లో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఉప్పల వెంకటేశ్, దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, హరిచంద్‌నాయక్, భూనాథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు మంజుల, ప్రియ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, లాయక్‌అలీ, శ్రీను, శ్రీనివాస్‌యాదవ్, చంద్రమౌళి పాల్గొన్నారు.



కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

నందిగామ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం : అంధుల ఆశ్రమంలో అంధ విద్యార్థుల మధ్య కేక్‌కట్‌చేస్తున్న మాజీ ఎంపీటీసీ భరత్‌రెడ్డి తదితరులు

కడ్తాల్: కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

మొయినాబాద్‌లో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

ప్రమాద రహిత వారోత్సవాల్లో ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్

షాద్‌నగర్‌టౌన్, జూలై 24: ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని ఆర్డీసీ డిపో ఆవరణలో డీఎం ఉష ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బస్సులను నడిపే సయమంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా బస్సులను నడపాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు సురక్షిత డ్రైవింగ్ అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం అర్జున్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎం అలీ, సూపర్‌వైజర్లు, గ్యారేజీ సూపర్‌వైజర్లు, సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

డ్రైవర్లను సత్కరిస్తున్న సీఐ, ఆర్టీసీ డీఎం

ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్

డ్రైవర్లకు ఘన సత్కారం..

ఇబ్రహీంపట్నంరూరల్ : ఆర్టీసీ డ్రైవర్లు వేగనియంత్రణ చర్యలు పాటించాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డీఎం వెంకట నర్సప్ప అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు ఘనంగా నిర్వహించి వేగ నియంత్రణ చర్యలు పాటించిన డ్రైవర్లకు ఉత్తమ సత్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో క్రమశిక్షణతో దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ..డ్రైవర్లు ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటూ సెల్‌ఫోన్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ప్రమాదాలను నివారించిన డ్రైవర్లను సీఐ, డీఎం సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్, సత్తయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్రిక్తత

మొయినాబాద్, జూలై 24 : మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో సర్వే నంబర్ 133లో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమిలో అతి పురాతన నిర్మాణం కూల్చివేత విషయమై స్థానికంగా మూడు రోజులుగా ఉద్రిక్తత కొనసాగుతున్నది. రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఘర్షనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఘటన స్థలం నుంచి ఎటూ 2 కిలో మీటర్ల దూరం వరకు ఐపీసీ సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ విధించినట్లు రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయమై చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ బుధవారం మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు అధికారులతో మూడు అంశాలపై చర్చించి, ఇరువర్గాల వారు సంతృప్తి చెందే విధంగా తీర్మానాలు చేశామని తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల

విస్తృత దాడులు

కడ్తాల్, జూలై 24: ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని కడ్తాల్, మాడ్గుల్ మండలాల్లోని నాటుసారా తయారీ స్థావరాలపై అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి ఆలయం వెనుకల గల షాపుల్లో, నాటుసారా అమ్ముతున్న ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశామని సీఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. అలాగే వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ వెళ్తున్న వ్యక్తి వద్